ఎంత సేపటికీ నిద్రపట్టడంలేదు. ఎంతగా ప్రయత్నించినా కన్ను మూత పడటంలేదు.

నాకెప్పుడూ ఇలాంటి అనుభవం ఎదురు కాలేదు.

వనజ పురిటికోసం పుట్టింటికి వెళ్ళింది. వనజ లేకపోవడం పెద్ద వెలితిగా ఉంది. వనజ లేని ఇంట్లో ఉండడమే కష్టంగా ఉంటోంది.

సరిగ్గా వనజలేనప్పుడే తన స్నేహితురాలు సుజాత రావడం, పరీక్షలని వారం రోజులు ఉంటానని చెప్పడం కష్టంగా లేకపోయినా కొంచెం ఇబ్బందిగా ఉంది.

సుజాత వాళ్ళు పెద్దగా ఉన్నవాళ్ళు కారు. ఆమె, ఆమె తల్లీ ఇద్దరే ఉంటారు: సుజాత ఒక్కతే వచ్చింది. ఆ మాత్రానికే వాళ్ళకు పెద్ద ఖర్చులా కనిపించింది. పేదరికం అలా అనిపింపజేస్తుంది కాబోలు!

వనజ ఉంటుందనే అనుకొన్నాను. లేకపోవడం బాధగా ఉంది. కాని నేను మాత్రం ప్రస్తుతం మీ ఇంట్లోనే ఉండక తప్పదు. మీకు ఇబ్బంది అని తెలుసు....

సుజాత మాటలకు అడ్డు తగిలాను.

పరవాలేదు లెండి! సమయం, సందర్భం వచ్చినప్పుడు ఒకరికొకరు సహాయపడకపోతే ఎలా? నాకేమీ ఇబ్బంది ఉండదు కానీ మీకేనా సకష్టంగా ఉండవచ్చు. మీరే వంట చేసుకోవలసి వస్తుంది. మీరొకళ్ళు చేసుకొన్నా చాలు! మరీ మీకు ఇబ్బందయితే మీకు హొటల్‌నుంచి క్యారియర్ తెచ్చి పెడతాను...

ఎంతమాట! నేను వంట చేయగలను. మీరుకూడా హొటల్‌లో తినడం మాని ఈ రెండు, మూడు, రోజులు ఇంట్లోనే భోంచేయవచ్చుగా....

సుజాత మాటలువింటూ ఆమెకు ఇల్లు మొత్తం అప్పచెప్పాను.

అంతవరకు బాగానే ఉంది.

రాత్రి భోజనంకూడా చేసాను. ఉన్నది ఒకటే గది. పడుకోవడం పెద్ద సమస్యలా అనిపించింది నాకు ఎందుకంటే రెండో గది అటాచ్‌డ్ బాత్‌రూమ్‌లాంటిది. అక్కడ పడుకోవటానికి కుదరదు. అంచేత నేను బయట వరండాలో పడుకోవటానికి నిర్ణయించుకొన్నాను.

చలికాలం, ఎముకల్లోంచి వణుకు పుడుతోంది. అయినా అలాగే దుప్పటి కప్పుకొని వనజను గురించి ఆలోచిస్తూ పడుకొన్నాను.

సుజాత చదువుకొన్నంతసేపూ చదువుకొని బెడ్‌ల్యాంప్ వేసుకొని పడుకొంది.



# వర్షం కురిసిన రాత్రి

డాక్టర్ గుమ్మనూరు రమేష్ బాబు

సరిగ్గా అప్పటినుంచే నాలో ఏదో తపన మొదలైంది.

వనజ రూపంచెరిగిపోయి సుజాతరూపం కళ్ళకు కట్టినట్లు కనిపించసాగింది.

ఆ విశాల నేత్రాలు.... ఒక్కసారిచూస్తే చాలు మరపుకురావు!

ఆ ఎర్రటి చెక్కిళ్ళు....కవ్విస్తూ ఆ రతిని పెంచే వలపు లోగిళ్లు! ఆ పలువరుస స్వాగతం పలికినట్లు ఉంటుంది.

ఆ తీయని పెదిమలు తేనెలు చిలుకుతూ రమ్మన్నట్లు ఉంటాయి.

ఆ సన్నని నడుము సన్నాయి మీటు తుంది.

ఆ రసధునులు చివ్వుమని మనస్సును కెలుకుతాయి. ఎత్తులు ఊరించి వేస్తున్నాయి.

పల్లాలు ఉడికించి వేస్తున్నాయి.

సుజాత రూపం నాలో కామరంగాన్ని సృష్టించింది.

ఆ యువతి సౌందర్యం నాలో మదన తాపాన్ని రగిలించింది.

అయినా నిగ్రహించుకొన్నాను.

తమాయించు కొన్నాను.

నాలో ముసురుకొన్న ఆలోచనలు!

మరింతగా దట్టమవుతున్నాయి!

గాడాంధకారంలో నల్లని మబ్బులు రంపు పెడుతూ!! ఈదురు గాలులు



హోరెత్తిపోయేలా అరుస్తూ! ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం మొదలయింది. అంత చలిలో సయితం వేడి సెగల వర్షం నాలో ప్రారంభమయింది.

అరెరే! వర్షం బాగా వస్తోంది. పైగా చలిగాలి. లోపలికిరండి. వరండా పూర్తిగా తడిసిపోయింది కదా!

సుజాత మాటలు!

సందేహించకండి. లోపలికి వచ్చి పడుకోండి. వర్షం తగ్గేలా లేదు.

సుజాత మాటలకు యాంత్రికంగా కది

లాను. లోపలికి వెళ్ళి ఒక వైపుగా జంప కాణాపరచుకొన్నాను. తలగడ పెట్టుకొని, దుప్పటి కప్పుకొన్నాను. సుజాత తలుపు గడియవేసి నాకు కొంచెం పై భాగంలో పడుకొంది. దుప్పటి గొంతువరకు కప్పు కొంది.

నిమిషాలు అతి బలవంతంగా కదులు న్నాయి.

నాలోని ఆలోచనలు వికృత వేషాలు వేస్తున్నాయి.

సభ్యత, సంస్కారం గుర్తుకురావడం లేదు. నీతి, నియతి ఏమాత్రం కనిపించడం లేదు. వనజ రూపం దరిదాపుల్లో లేదు.

ఆమెతోపంచుకొన్న మమతాను రాగం గుర్తుకు రావడం లేదు.

కేవలం సుజాత!

రకరకాల భంగిమల్లో!!

బుసలుకొడుతూ కోరికలు!

పడగలు విప్పుతున్న నీలి నీడలు

అడ్డుపెట్టేవారెవ్వరూ లేరు!

అడిగే దిక్కుకూడా లేదు!

సుజాతను.... సుజాతను ఈ రాత్రికి సొంతం చేసుకొంటే.... నాలోదాహం విశ్వ రూపాన్ని ప్రదర్శిస్తోంది.

ఈ ఒక్క రాత్రికి ఈ యువతితో సుఖాన్ని పంచుకుంటే? నాలో మోహం రేకులు విప్పుకుంటోంది.

ఒళ్ళంతా వేడెక్కింది. కైపు తలకెక్కు తోంది.

సరిగ్గా అదే సమయంలో కరెంటు పోయింది.

అంతా చీకటి!

నాలోని మృగం లేచి నిలబడింది.

వావివరుసలు తెలియని ఉద్రేకం

నేను నెమ్మదిగా సుజాతదగ్గరికి వెళ్లాను

ఆమె ఉలిక్కిపడింది.

ఎవరు? అంది.

నేనే అంటూ నిశ్చలంగా" అన్నాను.

మీరారండి. అంటూ ఆమెపైకిలాగింది

నేను ఊహించని పరిణామమిది.

అసలు ఆమె అలాప్రవర్తిస్తుందని అను కోలేదు. తడబడ్డాను.

తట్టుకోలేకపోయాను.

ఆమె నన్ను గట్టిగా అదిమి పట్టుకొంది.

తమకంతో నేను ఆమె వొంటినంతా నలిపివేసాను. ఆమె నన్ను దుప్పటిలోకి లాగుకొంది.

ఆవేశంతో నేను ఆమెను గట్టిగా పైన వేసుకొన్నాను.

ఆ చీకట్లో ఆమె పాలిండ్లు తగిలాయి.

విద్యుత్తు ఒళ్ళంతా ఆవహించినట్లు అర్థంకాని ఆరాటం అధరామృతపు రుచి ఎలాంటిదో అంతకు ముందే తెలిసినా ఇదో రకం!

మాదక ద్రవ్యంలా మత్తుగా ఉంది.

నిషా ఎక్కుస్తోంది.

ఆడదాని కౌగిలి ఎలా గిలిగింతలు పెడు తుందో అప్పటికే తెలిసినా ఇదోరకం అను భవం.

ద్రాక్షసారాయిలో హృదయంతడిసినట్లు అన్పించింది హుషారునిస్తోంది.

స్వర్గసుఖం అందే తరుణంగా....

అమరత్వం పొందే సమయంలో....

నాలోనిమృగాన్ని జయించింది సంస్కా రం.


నాభార్యపట్ల నాలో ఎక్కడో ఏమూలో ఉన్న అనురాగం.

నాలోని మనీషి నన్ను స్వాధీన పరచుకొన్నాడ్.

చెలరేగుతున్న అపర మహపాన్ని మర్దించే శక్తిని సంపాదించుకొన్నాడు.

అది ఆత్మశక్తి.

మనజాతి సంస్కృతిలో దాగివున్న అనంత శక్తి.




నన్ను నేను విడిపించుకొన్నాను.

ఆమె బాహుబంధం ఉక్కిరి బిక్కిరి చేస్తున్నా నన్ను నేను సంభాళించుకొన్నాను

బలహీనమైన క్షణాన్ని తిప్పికొట్టాను.

బలవంతంగానైనా మనస్సును మేలు కొలిపాను.

మేనిపొంకంతో ఆమె అంటుకొని వస్తున్నా ఆమెను దూరం చేసాను.

నగ్నంగా అందం విందు చేయడానికి వస్తున్నా నా దారి మళ్ళించుకొన్నాను.

తటాలున లేచాను.

వడివడిగా తలుపు దగ్గరికి వెళ్ళి గడియ తీసాను.

వరండాలోంచి పెరట్లోకి వెళ్ళాను.

పెరట్లో రావిచెట్టుకింద కళ్ళు మూసు కొని కూలబడ్డాను.

కుంభ వర్షం కురుస్తోంది.

చలిగాలులు ఒళ్ళంతా గాయాలు చేస్తు న్నాయి.

తడిసి ముద్దయిపోయింది దేహం.

గుండె గదులనిండా పొంగి పొరలుతున్న నెత్తుటి సుడులు.

వాన ఇంకా ఆగలేదు.

ఆక్రోశించి మౌనంలా వర్షిస్తున్న సంస్కార బలం!

చినుకుల చప్పుడు విన్పిస్తూనే ఉంది

లోపలి గుండె చప్పుడు ఇంకా స్పష్టంగా విన్పిస్తోంది.

ఒక గంట గడిచింది....భారంగా! ముభా వంగా! వాన వెలిసింది....మామూలుగానే! యథా ప్రకారం! ప్రాయశ్చిత్తంపొందినట్లు ఏదో హాయి ఆవరించింది. పశ్చాత్తాపంవల్ల అప్పటికే అంటిన మలినం తొలిగిపోయింది.

నెమ్మదిగా గదిలోపలికి వచ్చాను.

ఆమె తప్పు చేసినట్లు తలవంచుకొని ఉంది.

అతికష్టంమీద గొంతు పెగిల్చాను.

"సుజాతగారు! ఈ సంఘటనను మరచి పోండి. బలహీన క్షణాలు ఎవరికైనా తప్పవు. మనం వాటికి బలి కాకుండా తప్పించుకోగలిగాము. అంతవరకూ అదృష్ట వంతులమే! తప్పులో నా భాగంకూడా ఉంది. నన్ను మన్నించండి.

సుజాత కళ్ళలో నీళ్లుతిరిగాయి!

ఆ నీళ్ళను తుడిచిన నా చేతులు ఇప్ప టికీ ఆమెకు జాబులు రాస్తూనే ఉంటాయి ●